# ఫ్యామిలీ ఫోటో

ఇంట్లోకి అడుగుపెడుతూనే 'అబ్బ !... ఏం ఘుమ ఘుమ మమ్మీ... అదిరిపోతోంది... బిర్యానీ చేస్తున్నావా...?' తన్మయత్వంతో అడిగాడు రఘు.

'అవున్రా... తిని చాలా రోజులైంది కదాని వెజిటబుల్ బిర్యానీ చెయ్యమని చెప్పాన్రా... రఘూ... రా ! ఇదేనా రావటం... కంటికి కన్పించి పదిహేను రోజులు దాటింది.... మరీ నల్లపూసవైపోతున్నావ్. సన్డేనాడైనా వచ్చి మమ్మల్ని చూసిపోవచ్చు కదా ?-' లోనికి ఆహ్వానిస్తూ అన్నాను.

'మీరు చాలా లక్కీ డాడీ !!. అందరికీ మీ అంతటి అదృష్టం వుండద్దూ?... ' డాడీ పక్కనే వున్న ఛైర్లో కూర్చుంటూ అన్నాడు రఘు.

'అవును మరి నువ్వేమో భార్యావిధేయుడివి కదరా? - నీకు నోరు లేదాయె... నువ్వు ఏదైనా చేసిపెట్టమని అడిగినా నీ పెళ్లాం మాట వినేదైతేగా?... ఏం చేస్తాం?... నీకు అన్నీ కష్టాలే... చిన్న వయసులో కడుపునిండా తిని సుఖపడే దాత లేదు నీకు... ' ఎద్దేవ చేస్తూ మాట్లాడాను.

'పాపం వాడినేమీ అనకండి. కోడలు గయ్యాళిదైతే వీడు మాత్రం ఏం చేయగలడు?. సుఖపడే రాత మనవాడి ముఖాన రాయలేదా దేవుడు. ఏరా అబ్బీ... నీ భార్యాపిల్లలు కులాసాయేనా? - ' పరామర్శగ మాట్లాడింది తల్లి.

'అవున్లే... కట్టుకున్న పెళ్లానికి... భర్తకు పిల్లలకు కడుపునిండా కమ్మగా చేసి పెట్టాలనే శ్రద్ధ ఏడిస్తేగా ? అది తింటే జలుబు చేస్తుంది... ఇది తింటే రోగమొస్తుందనేసి ప్రతి దానికీ శాపనార్థాలేనాయె?. కోడలుగారు తినదు... మొగుడుకి చేసి పెట్టదునే విషయం మనకు తెలయనిదా ఏంటి?-'

'అంత ఎగతాళి వద్దులే డాడీ ! అది మంచిదే... కాకపోతే పొగరు... తలబిరుసుతనం... నోరుపారేసుకోవటం ఎక్కువ...'

'పెళ్లాన్ని మాట పడనీయవ్ !.కట్టుకున్న భార్యని కంట్రోల్ చెయ్యలేని వాడి అవస్థ ఇలాగే ఏడుస్తుంది. నీ పెళ్లానిదంతా ఎడ్డెమంటే తెడ్డెం. నువ్వు అడిగింది... కావాలన్నది అసలు చెయ్యనే చెయ్యదు. ఏం చేసాం. నిన్ను గుప్పెట్లో పెట్టుకుందా మహా ఇల్లాలు. తనాడమన్నట్టల్లా గంగిరెద్దులా తలాడిస్తూ ఆడుతూంటావ్....' నిట్టూర్చాను.

'నువ్వు చెప్పేదీ రూటే డాడీ. యాభైవేలు తెచ్చి నెలనెలా దాని దోసిట్లో పోస్తున్నా.. రోజూ నా మొహాన పచ్చడి మెతుకులేనాయె?- జిహ్వాచాపల్యం చంపుకోలేక బైటెక్కడైనా తిందామనుకుంటే ఆర్థిక ఆంక్షలతో చస్తున్నాను. ప్రతి పైసాకి లెఖ అడుగుతుందాయె. ఏంచేయను?-' నొచ్చుకుంటూ బాధపడ్డాడు రఘు.

మేం వుండే ఈ ఇల్లు తప్ప... ఇతరత్రా స్థిర చరాస్తులేం లేకపోయినా... పెన్షన్ బెనిఫిట్ లేకపోయిని... బ్యాంకులో వేసిన టెర్మినల& బెనిఫిట్స్ పైన వచ్చే వడ్డీతో నేను మీ మమ్మీ ఇద్దరం సుఖంగ బతికేయటం లేదూ; - ఇన్నేళ్ల సంసారంలో మీ మమ్మీ ఏనాడూ నామాట జవదాటి ఎరగదు. గీసిన గీటు దాటదు. నే చెప్పేదే వేదవాక్కు... నీకు తెలియనిదేముంది? భార్య అణకువగా వుంటూ భర్త మాటకు గౌరవిస్తుంటేనే సంసారం సుఖమయమౌతుంది. లేకపోతే... కాట్లకుక్కల్లా నువ్వెంతంటే... నువ్వెంతని పోట్లాడుకుంటూ వుంటే... జీవితం చిరిగిన విస్తరౌతుంది. ఎవ్వరికీ మనశ్శాంతి వుండదు. కొత్తల్లో పెళ్లాం కదాని చంకనెత్తుకుంటే... తర్వా త ఎంత మొత్తుకున్నా దిగదు. ఏడ్చి గెలుస్తుందిరా పెళ్లాం ! వాళ్లకది మోస్ట్ పవర్‌ఫుల్ వెపన్ ! అప్పుడే ఏమైంది... నీకు ముందుంది ముసళ్ల పండగ...'

'కాస్త మీ సోది ఆపుదురూ ! - ఒరే రఘూ మాతోపాటు కాస్తంత బిర్యానీ ఎంగిలిపడుదువుగాని లేచి దొడ్లోకెళ్లి కాళ్లు కడుక్కొని రా... నీకు మీ డాడీకి వడ్డించేస్తాను...'

'ఇంట్లో తప్పించి బైట ఎక్కడైనా తినే భాగ్యం అదృష్టం నాకెక్కడిదే మమ్మీ !. మా ఆవిడ నాకిచ్చిన టైమ& అయిపోవచ్చింది. ముగిసే సమయానికి ఠంచనుగా ఇంట్లో లేననుకో... నా పని ఇంతే సంగతులు ! అమ్మగారింట్లో పీకలదాకా మెక్కి వచ్చావా అంటుంది. తిన్నానోలేదో నిర్ధారించుకోవటానికి నా నోరు... కుడి చెయ్యి వాసన చూస్తుంది. అందుకే... నన్ను వెళ్లనీ... వెళ్క ఉంటే శాపనార్థాలు... అపార్థాలు.. అనర్థాలు జరిగిపోతయంఎ. నా తద్దినం పెట్టేస్తుంది. నా మాడు అంటేస్తుంది!.... కాబట్టి వస్తా...' కూర్చున్న వాడల్లా లేచి వేగంగ ఇంట్లోంచి వీధిలోకి నడిచాడు రఘు.

వాడి చర్యలు నాకేం కొత్తకాదుగా? అందుకే నివ్వెరపోలేదు. ముక్కున వేలేసుకోనూలేదు.

నాకు... పంచపాండవుల్లాంటి అయిదుగురు మగ వెధవలు!. అదృష్టమో... దుదృష్టమో... ఆడసంచులేదు. అంచేత ఒక విధంగ బతికిపోయాను. - వున్నట్టయితే...

వాళ్లని చదివించటంతోపాటు చెవులకు... ముక్కుకు... మెడలోకి చేయించటానికి బోలెడు ఖర్చు ! ఇది చాలదన్నట్టు ఆడపిచ్చుగలకు వేలకువేలు కట్నాలు కుమ్మరించి అల్లుళ్లను కొనుక్కురావాలి ! తర్వాత ఏటా పురుళ్లు... నామకరణాలు... అబ్బో ! వాచిపోయేది. ఇలాంటివేమీ చేయటం నావల్ల కాదనేసి ఆ దేవుడు మగకుంకలనిచ్చి పుణ్య కట్టుకున్నాడు !

మనపిల్లలదేముంది? గోచీపెట్టుకు తిరిగేస్తారు. ఆడపిల్లల విషయం అట్లాకాదు. వయసొచ్చాక వెయ్యి కళ్లతో కనిపెట్టి వుండాలి ! అడ్డమైన వెధవలతో లవ్వులో పడకుండా కట్టుదిట్టం చేయాలి... కిడ్నాపుల... మానభంగాల బారిన పడకుండా జాగ్రత్తవహించాలి. డాడీ మమ్మీలకు వాచ్‌మెన్ వుద్యోగమే !

నా కొడుకులను పంచపాండవులతో పోల్చటం ఒక విధంగ సబబుకాదు !. చేతివేళ్లతో పోల్చటమే కరెక్ట్ !. ఎందుచేతనంటే... చేతివేళ్లలో హెచ్చుతగ్గులున్నట్టే... అయిదుగురికీ ఒకేవిధమైన నడవడిక అబ్బలేదు. వారి మధ్య బోలెడంత వ్యత్యాసం!... మనస్తత్వంలో... బుద్ధుల్లోను !

హెచ్చుతగ్గులు... తేడా లేకుండా అందరినీ చదివించాను. వాళ్ల కృషి.. తెలివిని బట్టి విద్యలో ఎక్కొచ్చారు.

నేను చేసిన వుద్యోగంలో పెన్షన్ సదుపాయం లేకపోయినా... చేతికి... అవసరాలకు సరిపోయేంత జీతం వస్తూండటంతో సంసారం లోటు లేకుండా...పైసా అప్పు చేయవలసిన అవసరం లేకుండా సాగింది. పిల్లల చదువులు... ఇంటి ఖర్చులకు... బొటాబొటీగా సరిపోతూ వున్నందున బ్యాంకు బేలన్స్ లేకపోయింది. అందుకు దిగుల్లేదు. రిటైరవగా వచ్చిన టెరిమినల్ బెనిఫిట్స్ తాలూకు వచ్చిన మొత్తాన్ని లాంగ్‌టరమ్ డిపాజిట్ల రూపంలో వుంచి వాటి మీద వచ్చే నెల వడ్డీ మా దంపతులకు ధారాళంగ సరిపోతున్నది.

నేను సర్వీసులో వున్న రోజుల్లోనే పిల్లలంతా సెటిలైనారు. ఎవరి సంపాదన.. సంసారం వారిది !

వయస్సు మీద పడుతున్నకొద్దీ పిల్లల దగ్గరకెళ్లి వారితో వుండాలనే కోరిక ప్రబలమౌతోంది!. నాకది చిరకు ఆశగానే మిగిలిపోయింది.

నా శ్రీమతి ఏనాడూ నా మాటకి ఎదురు చెప్పదు. మహాసాత్వికురాలు !. నాతోటిదే దాని లోకం ! ఇది కావాలి అది తెచ్చిపెట్టు అంటూ అడిగి ఎరుగదు.

ఈరోజుల్లో కోడళ్లు... దానిలా వుంటరనేది కేవలం భ్రమ !. నేటి తరం ఆడపిల్లలకు ఆతిశయం జాస్తి ! పెద్దల ఎడల గౌరవం నాస్తి !. నువ్వెంతంటే నువ్వెంతని నోటికెంత మాటవస్తే అంత మాట అనేస్తున&ఆనరు. అణకువల్లేవు. కట్టుకున్న భర్తను ఏకవచన ప్రయోగంతోనో... పేరుపెట్టో పిలిచేస్తున్నారు. ఇదే నేటి నాగరికత ప్రభావం. ఇహ... అత్తమామలనేం చూస్తారు? వారికేం పెడతారు?

మా పెద్దవాడైన రాజీవ్ ముఖాన సుఖపడే రాత లేకుండాపోయింది ! అంతా వాడి స్వయంకృతాపరాధం ! వాడు పని చేసే కంపెనీలో కొలీగ్‌ను ప్రేమించి మాకు చెప్పకుండా మాతో ప్రమేయం లేకుండా.... అతి సీక్రెట్‌గ రిజిస్టర్ వివాహం చేసున్నాడనే నిజం మాకు చాలా లేటుగా తెల్సింది !

ఇద్దరూ స్ఫావేర్ కంపెనీలో జాబ్ చేయటం మూలాన వేలకు వేలు జీతాలు తీసుకుంటూ రోజులు జల్సాగ గడిపేస్తూండగ వాళ్లకో కొడుకు పట్టాడనే విషయం కూడామాకు తెలియనీయలేదు. క్లబ్బులు.. పబ్బులకు బడ్బు తగలేస్తున్నీరన్న విషయం కర్ణాకర్ణికగా మాకు తెలిసినా మా జోక్యం అనవసరమన్పించింది. వాళ్ల సంపాదన వారి ఇష్టం ! మనం చెప్తే వినేరోజులా ఇవి అన్పించి నేను నా భార్య నోళ్లు నొక్కేసుకున్నాం.

కొడుక్కి ఆరునెలలు నిండీ నిండక ముందే కోడలు పిల్ల భర్తతో గొడవపడి పిల్లవాడితో విడిపోయింది. కొద్దిరోజులకే పిల్లవాడిని తీసుకుని కోడలు హైదరాబాద్‌లో వున్న ఆఫీసుకు ట్రాన్స్ఫర్ మీద వచ్చేసిందని తెల్సింది.

రాజీవ్ అమెరికా వెళ్లిపోయినట్టు అతని మిత్రులు ఎప్పుడో నాతో చెప్పగా తెలిసింది. ఇదేం ఖర్మరా బాబూ... పెద్దవాళ్లం బ్రతికి వుండగానే ఇంతటి ఘోరాలు జరగటమేమిటని బాధపడ్డాను. నా శ్రీమతి మంజువాణికి దు:ఖం ఆగలేదు. దాన్ని ఓదార్చుటం నావల్ల కాలేదు. అనర్థం జరిగిపోయిందంటూ బాధపడుతూ ఓ వారం రోజులు తిండి మానేసి పెద్దవాడి మీద బెంగపెట్టుకుంది. అది మళ్లీ మనిషి కావటానికి నెలరోజులు పట్టింది.

రెడవ బడుద్దాయ్ ఐ.పి.ఎస్ ! ఎ.సి.పి.గా వైజాగ్‌లో కాపురం. వీడిది మరో విధమైన 'శాడ్ స్టోరీ'. ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చిన కొత్తల్లో... ఓ లేడీ పోలీసు కానిస్టేబులు ఎర్రగ బుర్రగ వుంది. డిగ్రీ చదివింది కదాని లవ్లఓ పడి వనఫైన్‌డే గుళ్లో పెళ్లి రహస్యంగ ఎవరికీ తెలీకుండా చేసుకున్నాడు.

వాడు చేసిన ఈ పిచ్చిపనికి లోకం కోడై కూసింది !. ఐ.పి.ఎస్. ఆఫీసరై యుండి ఆఫ్ట్రాల్ ఒక లేడా కానిసేబుల్‌ను మేరేజ్ చేసుకోవటమేమిటని ముక్కున వేలేసున్నారంతా !

వీడికిదేం పాడు బుద్ధి ! ఇలాంటి కక్కుర్తి పని ఎందకు చేసినట్టు? అనేసి నేను నా శ్రీమతి బాధపడ్డాం ! ఓసారి వెళ్లి చూసొద్దామన్పించినా... చెప్పకుండా వెడితే వాడేమైనా అంటాడేమోని జంకి నోరు మూసుకుని వుండిపోవలసివచ్చింది.

'బుద్ధీ ఖర్మానుసారిణీ' అంటే ఇదేనే మంజూ. వాడి తలరాత అలావుంటే కన్నవాళ్ల మాత్రం చేయగలిగేదేముందీ అంటూ శ్రీమతిని ఓదార్చాను.

'వాడైనా మనకు జరిగన విసయం చెప్పకపోవటం ఏంటండీ?-' కళ్ళొత్తుకుంటూ బావురుమంది మంజు.

దాన్ని ఓదార్చటం నావల్ల కాలేదు.

మూడోవాడు రఘు !. వాడిది ట్రెడిషినల్ మ్యారేజ్. సాంప్రదాయ కుటుంబంలోంచి వచ్చిన పిల్ల కావటంతో మాలో ఇముడుతుంది కదా అనుకున్నాం!. పి.జి. చేసిన తాను డిగ్రీ చదివిన మావాడిని పెళ్లాడటంతో కోడలిపిల్లదే ఇంట్లో పై చెయ్యి అయింది. మొగుడిపట్ల భయభక్తుల్లేవని రానురాను తెల్సింది ! నోటికి ఎంత మాటొస్తే అంత అనేస్తుంది. వళ్లు పొగరెక్కువ! పరమ గయ్యాళి! మా రఘుని చెప్పుచేతల్లో పెట్టుకుంది. వాడు మేధకుడు కావటంతో నోరెత్తడు. పెళ్లామంటే భయం భక్తి వాడికి ! జీతం తెచ్చి పెళ్లాం దోసిట్లో పొయ్యాల్సిందే. అన్నింటికీ చిల్లిగవ్వుండదు. పాతిక వేలు జీమన్న మాటేగాని... వాడిదంతా పైనపటారం... లోన లొటారం సామెత !. వరి పిరికి సన్నాసి !!.

రఘు ఫ్యామిలీ తొమ్మిదో నెంబర్ రోడ్డయితే... మేముండేది పదిహేనో నెండర్ ! ఇద్దరం ఒకే కాలనీలోనే వుంటున్నా... వారానికోసారి... అదీ ఆదివారం వచ్చి మమ్మల్ని చూచి పలుకరించిపోతూంటాడు.

ఇకపోతే... నెంబర్ ఫోర్ సతీష్ ! పి.జీ. కాగానే ఆర్మీలో ఆఫీసర్ పోస్ట్‌కి సెలక్షనొచ్చి ఢిల్లీ వెళ్లిపోయాడు. దేశసేవ చేసి మాతృభూమి తన సర్వస్వం అర్పించాలనుకునే మనస్తత్వం ! చిన్నప్పటి నుండి దేశభక్తి ఎక్కువ ! డిసిప్లిన్డ్ ఫెలో ! నా బావమరిది రెండ కూతురుతో వాడి పెళ్లి అయినందుకెంతో ఆనందించాం !

ఢిల్లీలో వాడికి బంగళా... కారు... ఇచ్చింది గవర్నమెంట్ !. వాడి పెళ్లి అయిన

ఏడాదికే కూతురు పుట్టింది ! పిల్ల 'బారసాల' ఫంక్షన్‌కు మమ్మల్ని ఫ్లైట్లో తీసుకెళ్లి ఓ పదిరోజులు వుంచుకుని తిరిగి మళ్లీ విమానంలోనే పంపించేశాడు. వీడి గురించి మాకే దిగులూలేదు.

కడగొట్టువాడు ఈశ్వర్ !. వీడి జాతకచక్రం రాసిన సిద్ధాంతిగారు ఈశ్వర్ లోకోత్తముడౌతాడని చెప్పగానే ఆశ్చర్యపోయాను.

అంటే ఏమిటని సిద్ధాంతిని అడిగాను.

'మరేం లేదండీ... ఏ రామకృష్ణ పరమహంసో... స్వామివివేకానంద అంతటి మహోన్నతమైన వ్యక్తి కాగల లక్షణలున్న జాతకుడు మీ అబ్బాయి...' అన్చెప్పటంతో విస్తుపోయాను. ఇలాంటి విషయం ఆడవారికెందుకు చెప్పటంలేని మంజువాణి దృష్టికి తీసుకెళ్లలేక మౌనంగవుండిపోయాను.

డిగ్రీ కాగానే వుద్యోగం చేయనన్నాడు. పెల్లి వద్దనేశాడు. టెన్త్ పాసైన నాటినుండే రామాయణ భరత భాగవతాలు క్షుణ్ణంగ చదివేవాడు. మోగా క్లాసులకెల్లేవాడు. ఆసనాలు వెయ్యటం గురువ వద్ద శిష్యరిక చేసి నేర్చుకున్నాడు.

ఈశ్వర్‌కి అన్నీ మంచి అలవాట్లు... గొప్ప లక్షణాలు అబ్బినందుకెంతో సంబరపడ్డాం !.. వీడిలో దైవచింతన భక్తిభావం ఎక్కువ!. ప్రబుఖుల స్వామీజీల ప్రసంగాలకు తప్పక హాజరవుతూంటాడు. చదువుతూనే... వేదాధ్యయనంలో పట్టుదలతో కృషి చేశాడు.

వీడిలోగల ఉన్నతమైన లక్షణాలను గమనిస్తూ మనసులో గర్వపడేవాడిని. మంజువాణి అయితే తెగసంబరపడుతూండేది.

అలాంటిది... అకస్మాత్తుగ ఈశ్వర్ ఇంటికి రావటం... కంటికి కన్పించటం మానేశాడు. పసిపిల్లాడేంకాదు మారు బడి పోయేటందుకు... కిడ్నాప్ కాబడటానికి!... బంధువులందరినీ ఫోన్లో సంప్రతించాను. ప్రయోజనం లేకపోయింది. ఏమైవుంటాడోనే దిగులు మమ్మల్ని కుదిపేస్తోంది. బాధకు గురిచేయనారంభించింది.

'ఈడొచ్చిన పిల్లవాడు కన్పించకుండా పోవటం ఏమిటండీ... నాకేదో భయంగా వుంది...' లబలబ మొత్తుకుంది మంజు.

'పోనీ పోలీసు రిపోర్టివ్వండడి... పేపర్లో ప్రకటన ఇవ్వండి...టివి.ల్లో చెప్పించండి... ఎంత బడ్బు ఖర్చు అయినాసరే వెనకాడద్దు....' సలహా ఇచ్చింది మంజు.

'అదంతా కాదుగానీ... వైజాగ్‌లో వున్న మన రెండో వాడికి ఫోన్ చేసి చెప్తాను.

ఎక్కడిన్నా వెతికి పట్టుకుంటాడు వాడిని....' ఆవిధంగ వూరడి కల్గించాను. ధైర్యాన్ని కూడగట్టుకుని సుధీర్‌ని కాంటాక్ట్ చేసి విషయం వాడి చెవినేశాను.

వారం తిరక్కుండానే వాడిని నుండి ఫోనొచ్చింది !

'సారీ డాడ్ ! ఈశ్వర్ మస్టేట్‌లో లేడని తెల్సింది. ఎక్కడో ఆశ్రమంలో సన్యాసం స్వీకరించాడని విన్నాను. ఇకపై మనం వాడిని కల్సుకోవటం సాధ్యపడదేమో?... ఐహిక సుఖాలు వద్దనుకుని హిందూ మత ప్రచారమే జీవితపరమార్ధంగ భావించి అలాంటి నిర్ణయం తీసుకొని వుంటాడు. వాడిని మనం మర్చిపోక తప్పదు. బాధపడకు డాడీ!...' విసయం బ్రీఫ్‌చేసి ఫోన్ కట్‌చేశాడు.

నాకు అప్పుడు గుర్తొచ్చింది సిద్ధాంతి ఈశ్వర్ జాతకం చూచి చెప్పిన మాటలు ! సిద్ధాంతి మాటల్లో అంతరార్ధం ఇదన్నమాట !

పోనీలే దేవుడు ఈశ్వర్ ముఖాన మంచి రాతేరాశాడు. ఏనాటికైనా వాడు ఏ మఠాధిపతో.... పీఠాధిపతో కాకపోడు ! కీర్తి ప్రతిష్టలు ఆర్జించటం ఖాయం ! అనే తృప్తి నాలో మిగిలింది.

కానీ నాబాధల్లా వక్కటే!.. ఇన్నేళ్లల్లో ఫ్యామిలీ మెంబర్సంతా ఒకచోట కల్సింది లేదు. మమతానురాగాలు పంచుకున్నదిలేదు.

కనీసం మేమంతా కలిసి ఒక ఫ్యామిలీ ఫోటో అయినా తీయించుకునే అవకాశం... ఆ ఫోటోలోనైనా చూచుకుని అయినా మురిసిపోయి తృప్తిపడే అదృష్ఠం లేకుండాపోయింది. ఎవరికివారే యమునా తీరే అన్న విధంగ ఎవరికి వాళ్లం విడివిడిగా బ్రతికేయాల్సిన దురదృష్ఠం మా ముఖాన రాసి వున్నందుకు ఒకవైపు ఖేదం... మరోవైపు మోదం !

గుర్తొచ్చినప్పుడల్లా చూసుకొని మురిసిపోయేందుకు ఫ్యామిలీఫోటో అయినా లేకపోయనే అనే చింత మాత్రం నన్ను నా శ్రీమతినీ బాధిస్తూనే వుంటుంది. మేము జీవించివున్నన్నాళ్లూ....!!

--- సమాప్తం ---